**గణపవరం**

**6.12.21**

ఈరోజు స్థానిక చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారిత విభాగం, గణపవరం మరియు ఎస్. ఆర్ అండ్ బి జి ఎం ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాల, ఖమ్మం మహిళా సాధికారిత విభాగం సంయుక్తంగా " వయోలెన్స్ అగైనెస్ట్ విమెన్ - ప్రిబర్త్ టు డెత్ అనే అంశంపై జాతీయ స్థాయి అంతర్జాల సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య వక్తలుగా నల్లమోతు శ్రీధర్, కంప్యూటర్ ఎరా మ్యాగజిన్ ఎడిటర్, ఆర్. శాంతి రెడ్డి, అడ్వకేట్, హైకోర్టు, హైదరాబాద్ మరియు కె. దేవాహనిష, అడ్వకేట్, హైకోర్టు, అమరావతి పాల్గొన్నారు. శ్రీధర్ సైబర్ హింస గురించి వివరిస్తూ సైబర్ హింస ఇటీవల బాగా పెరుగుతున్నదని మహిళలు సామజిక మాధ్యమాల్లో ఫోటోలు మరియు వీడియోలు షేర్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని చెప్పారు. శాంతి రెడ్డి హింస యొక్క రూపాలను వివరిస్తూ హింసను అరికట్టడానికి ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. దేవ హనీషా హింసను అరికట్టడంలో ఉన్న చట్టపరమైన ఏర్పాట్లను వివరించారు. సదస్సులో గణపవరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్యాంబాబు, ఖమ్మం కళాశాల ప్రిన్సిపాల్ జాకీరుల్లా , ఖమ్మం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, అధ్యాపకులు మధురాజు, అక్కిరాజు, స్వరూప, చైతన్య, సాంబశివరావు, సత్యవతి మరియు పలు రాష్ట్రాల అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.